NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com
# నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
సోమవారం
2-12-2024




## అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం విజయవంతం చేయండి

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 1.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆర్డిటి ఆడిటోరియం నందు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఈనెల మూడో తేదీన ఆర్ డి టి ఆధ్వర్యంలోజరుగుతుంది. అంతర్జాతీయ వికలాంగుదినోత్సవానికి పెద్ద దోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని వికలాంగుల, సోదరీ సోదరీమణులు, తప్పకుండా డిసెంబర్ నెల మూడో తేదీన ఉదయం 9 గంటలకు అందరు మీటింగ్‌కు హాజరుకావాలని మందగిరి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. సమావేశంలో వికలాంగుల చట్టాలు, వికలాంగులకు అవసర మైన అన్ని వివరాలు గురించిఈ సమావేశంలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన వారికి భోజనము మరియు, రవాణా సౌకర్యం కల్పించబడుతుందని, దివ్యాంగుల, సోదరీ సోదరీమణులు తప్పనిసరిగా హాజరు కావాలని మందగిరి. చంద్రశేఖర్ కోరారు.

## శ్రీశైలం ఘాట్ రోడ్‌లో తుఫాన్ బోల్తా

పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 1.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రయాణికులు, తుఫాన్ వాహనంలో శ్రీశైలం వెళ్లి, భ్రమరాంబ దేవి, మల్లికార్జున స్వామిని దర్శించుకుని తిరిగి దోర్నాల వైపు వస్తున్న గా, నల్లమల్ల అటవీ ప్రాంతం శ్రీశైలం ఘాట్ రోడ్ లో పెద్ద మూలమలుపు వద్ద బులోరా వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. బులోరా వానలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. తుఫాన్ వాహనాన్ని దోర్నాల ప్రజలు అందరూ వాహనాన్ని లేపారు. దీంతో కర్ణాటకప్రయాణికులు సురక్షితంగా బయలుదేరివెళ్లారు.

## జనవరి 5న విశ్వహిందూ పరిషత్ భారీ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలి రావాలి

హైందవ శంఖారావం జయప్రదం చేయండి



పెద్ద దోర్నాల నిలగిరి వార్త. డిసెంబర్ 1.

జనవరి 5వ తేదీన విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడలో జరగబోయే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది ప్రజలు తరలివచ్చి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రామకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని శివసదనం నందు హైందవ శంఖారావ మండలసన్నాహాక సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ యావత్ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ భారతదేశంలో ఉన్నటువంటి దేవాలయాలకి హిందువులకి ఇంకా స్వాతంత్రం రాకుండా ప్రభుత్వ చేతుల్లోనే మగ్గుతున్నాయని, దేవాలయా లు లు అన్య మతస్తుల చేతుల్లో ఉన్నాయని దానిద్వారా హైందవ ధర్మానికి ఎంతో నష్టం వాటిల్లుతుందని, మా న దేవాలయాలను ప్రభుత్వ చర నుంచి విడిపించుకోవడం, ప్రతి ఒక హిందూ బాధ్యత అని దీని కోసం ప్రతి ఒక హిందువు జనవరి 5వ తేదీన విజయవాడలో జరగబోయే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది మద్దతు తెలియజేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మార్కాపురం గ్రామీణ త %శీ%డ కార్యవాహ తంగిరాల. కిషోర్ రెడ్డి, మరియు ఇందు సంఘ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## శతకవుల సమ్మేళనంలో రజనీకాంత్ ఆచార్యకు సత్కారం

విజయవాడ బుక్ ఫెస్టివల్ ప్రాంగణంలో తెలుగుశత కవుల సమ్మేళనం






బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త

నేడు ఆదివారం విజయవాడ లోని విజయవాడ బుక్ ఫెస్టివల్ ప్రాంగణం లో తెలుగు పోయెట్రి ఫెస్టివల్ లో భాగంగా, అమరావతి ఆర్ట్ ఫౌండషన్ వారి తొలి కార్యక్రమంలో భాగంగా జరిగిన శత కవుల సమ్మేళనం లో పాల్గొని, కవితా పఠనం తో శత కవుల , రచయితల, కృష్ణమ్మ పరవళ్లు, కనకదుర్గమ్మ వారి దివ్య ఆశీస్సులు, మరియు విజయవాడ గొప్పతనాన్ని గురించి, వచన కవితలను చదివిన సందర్భంగా , మన కోదాడ వాస్తవ్యులు, చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం అర్చకులు, రజనీ కాంత్ ఆచార్య, ప్రముఖ కవి , రచయిత సాహిత్యాభి లాష సాహితీరత్న సాహిత్యప్రావీణ్య, పురస్కార గ్రహీత, ను ఆ సంస్థ వ్యవస్థపక అధ్యక్షులు ,కళారత్న డా. పొట్లూరి హరికృష్ణ, గారి సారధ్యంలో , ప్రముఖసంఘసేవకులు కళా పోషకులు గోళ్ళ నారాయణ సాహితీవేత్త యస్.డి.సుభాని, ప్రముఖ సాహితీవేత్త బివివి సత్య నారాయణ, అమరావతి ఆర్టు ఫౌండషన్ అధ్యక్షురాలు శ్రీమతి కె. విజయలక్ష్మి గారు, స్వహస్తాల మీదగా జ్ఞాపిక, శాలువ, ప్రశంసా పత్రం ను బహుకరించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి శత కవులు, కవయిత్రులు పాల్గొని, వివిధ సామాజిక సమస్యలను ఎంచుకుని కవితా గానం చేసి, ఘన సత్కారం పొందినారు.

## నూకలమర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు

బొడ్డు శంకరవ్వ రాములు తాజా మాజీ ఎంపీటీసీ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి లో గత ప్రభుత్వం హామీ ఇచ్చి నేరవేర్చకపోయినా కానీ గత అసెంబ్లీ ఎన్నికల్లో శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నూకలమర్రి గ్రామానికి వచ్చి ఇచ్చిన హామీ మేరకు నూకలమర్రి గ్రామనికి 2 కోట్ల 33 లక్షల 72 వేల రూపాయలతో 33/11 కేవీ సబ్ స్టేషన్ ను మంజూరు చేశారు నూకలమర్రి ప్రజల చుట్టూ గ్రామాల ప్రజల కొన్ని యేండ్ల కల సాకరం అయ్యింది ఈ సందర్బంగా మా తరపున గ్రామ ప్రజల తరపున చుట్టూ గ్రామాల తరపున శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనువాస్ ని మర్యాద పూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసి శాలువ తో సన్మానించి స్వీట్ తినిపించి ధన్యవాదములు తెలిపిన తాజా మాజీ ఎంపీటీసీ బొడ్డు శంకరవ్వ రాములు బొడ్డు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మన వంటగది.. మన బాధ్యత..

ప్రభుత్వ రంగ ఆయిల్ కంపెనీల వంటల పోటీలు

గ్యాస్ ప్రమాదాలపై అవగాహన కోసం పోటీలు

పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు





కరీంనగర్, నీలగిరి వార్త డిసెంబర్ 1 :

మన వంటగది.. మన బాధ్యత..నినాదంతో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్ పి జి) వినియోగదారులకు అవగా హన కల్పించేందుకు ప్రభుత్వం రంగ ఆయిల్ కంపెనీలు ఐఓసియల్, హెచ్పీసీయల్,బిపిసియల్ దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో వంటల పోటీలకుశ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా కరీంనగర్ గాయత్రిఫంక్షన్ హాల్‌లో ఆదివారంవంటల పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వంట చేసే సమయంలో గ్యాస్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత,అనే అంశాలను న్యాయనిర్ణేతలు పరిశీలించారు.కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఐఓసియల్ కరీంనగర్ విక్రయ అధికారి మిట్ట మహేశ్ మాట్లాడుతూ యల్పీజి వాడకంలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా వుండలన్నదే ప్రభుత్వ నినాదమని, అందుకే మన వంటగది మన భాద్యత అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఈ వంటలపోటీలను వివిధ ఆయిల్ కంపనీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.వంటగది భద్రత కొరకు ఐదు సూత్రాలు పాటించాలని, అందులో సిలిండర్ తీసుకునేటప్పుడు ప్రీ డెలివరీ చెక్,స్టౌ ప్లాట్ఫాంపై వుంచడం,వంటపని తరతవా రెగ్యులేటర్ ఆఫ్ చేయడం, లీకేజి జరిగినప్పుడు 1906 టోల్ ప్రీ నంబరుకు ఫిర్యాదు చేయడం, ఎల్లప్పుడూ సురక్ష రబ్బరు ట్యూబ్ వాడడం ముఖ్యాంశాలుగా గుర్తించాలని కోరారు.సీనియర్ యల్పీజి డీలర్ హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీస్ అధినేత పి.వి.మదన్ మోహన్ మాట్లాడుతూ యల్పీజి పట్ల కస్టమర్లకు అవగాహన కల్పించేందుకు గత ఏప్రిల్ నుండి బియస్సి ప్రాథమిక భద్రతా తనిఖీల పేర డెలివరీ సిబ్బంది ఎనిమిది అంశాలతో కూడిన ప్రశ్నావళి ద్వారా ఇంటింటికి తిరిగి భద్రతా తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ఇది పూర్తిగా ఉచితమని చెప్పారు.కస్టమర్లు విధిగా సురక్ష రబ్బరు ట్యూబు మార్చుకోవాలని దాని కాలపరిమితి ఐదు సంవత్సరాలు ఉంటుందన్నారు. 190 రూపాయల విలువచేసే సురక్ష రబ్బర్ ట్యూబు 150 రూపాయలకే వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు.ప్రశాంత్ ఎంటర్ప్రైజ్ భాగస్వామ్యంలో ప్రభుత్వ రంగ ఆయిల్ కంపనీల పిలుపు మేరకు నిర్వహించిన మన వంటగది మన బాధ్యత కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలకు అభినందనలు తెలిపారు.తెలంగాణ యల్పీజి డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు హరిక్రిష్ణ మాట్లాడుతూ గ్యాస్ ప్రమాదాలు జరగకుండా కస్టమర్లకు అవగాహన కల్పించే చొరవ డెలివరీ సిబ్బంది తీసుకోవాలని, సిలిండర్ల జారీచేసేప్పుడు ప్రాథమిక డెలివరీ చెక్ నిర్వహించాలని కోరారు.స్థానిక ప్రశాంత్ ఇండేన్ డీలర్ బొమ్మ రాధక్రిష్ణ కార్యక్రమ ప్రాధాన్యత వివరించారు.ఈ కార్యక్రమంలో కళ్యాణి హరికిషన్ నేదునూరి,మునిపల్లి ఫణిత,చైతన్య న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి గ్యాస్ వాడకంలో నియమాలను పాటించిన వారిలో ముగ్గురిని బహుమతులకు ఎంపిక చేశారు.పుష్పరిణి,రమాదేవి,సునీత ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు.పోటీలలో పాల్గొన్న మహిళలకు గ్యాస్ స్టౌలనం ప్రశాంత్ గ్యాస్ ప్రోత్సాహకంగా అందించింది.సీనియర్ డీలర్లు దీన్ దయల్,రాజిరెడ్డి,అంజయ్య,జగన్‌రాము, మల్లేశం,సర్దార్ సింగ్ రాజు,సమ్మక్క,సీనియర్ కస్టమర్ రమేశ్, స్టాఫ్ పవన్,దేవేందర్,సాయి,మనోజ్ ప్రభు, శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక భద్రతా తనిఖీలు ఎక్కువగా నిర్వహించిన డెలివరీ సిబ్బందికి మెమొంటోలు అందచేశారు.

## పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో అన్నదాన కార్యక్రమం





ఎమ్మిగనూరు నిలగిరి వార్త (1 డిసెంబర్)

జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు పెద్ద ముష్టి నల్లన్న అలియాస్ అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతి రాజు మాదిగ కుమారుడు గత నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోయిన శావల సతీష్ కుమార్ 4వ జయంతిని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు టౌన్ లో వెలసిన పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నందు అనాధ పిల్లలకి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ పాల్గొని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరి జన్మదినం కంటే ఒకరి మరణ దినం గొప్పదని చాటి చెప్పడం మా జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శాంతిరాజు కుమారుడు సతీష్ కుమార్ కే దక్కిందని మాట్లాడిరాబోయే రోజుల్లోనా సతీష్ కుమార్ జ్ఞాపకార్థంగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి, జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం విప్లవ కార్యక్రమాలతో పాటు, సేవా కార్యక్రమాలు కూడా చేస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు సింగనేటి నరసన్న, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గంధాల మణికుమార్, జై భీమ్ ఎంఎస్ఎఫ్ ఆదోని డివిజన్ అధ్యక్షులు కనకవీడు సంధ్య పోగు ఎర్రన్న మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు పెద్ద ముష్టి నల్లన్న మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుచ్చిబాబు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి సురేష్ సుమాల మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శావల సత్యానందం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప మాదిగ,నందవరం మండల జడ్పిటిసి నిఖిల్ చక్రవర్తి, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండలం ప్రధాన కార్యదర్శి నడిమిగేరి నాగరాజు మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల కన్వీనర్ పరంపోగు సురేష్ మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్ మండల నాయకులు మంచోది దుబ్బన్న,జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం నాయకులు వరాలు, రాజు,ఏలియా, కుటుంబ సభ్యులు సలోమి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర స్థాయిలో జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న జిల్లా వాసి ఎండి. మోసిన్

- జిల్లా వాసులు,తోటి ఉపాధ్యాయుల నుండి కురుస్తున్న ప్రశంశల వర్షం
- అవార్డు పొందడం అదృష్టంగా భావిస్తున్నా: ఉపాధ్యాయుడు ఎండి. మోసిన్





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వృత్తులన్నింటిలో అత్యుత్తమ వృత్తి ఉపాధ్యాయ వృత్తి, ఉపాధ్యాయుడు మరో బ్రహ్మ. అజ్ఞానాంధకారాన్ని తొలగించి బోధన వెలుగు కిరణాలతో విద్యార్థుల జీవితంలో ప్రగతి బాటలు వేసి జీవితపు ఉన్నత శిఖరాలకు అధిరోహింపజేసే శక్తి ఉపాధ్యాయుల సొంతం.అందులో కొందరు ఉపాధ్యాయులు మాత్రం ప్రపంచ పటం మీద కలకాలం నిలిచేందుకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల శ్రేయస్సు, సమాజ శ్రేయస్సుకు పాటుబడుతుంటారు.అలాంటి తపన కలిగిన ఉపాధ్యాయులలో ఒకరైన వికారాబాద్ జిల్లా వాసి ఎం.డి.మోసిన్ జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం విశేషం. హైదారాబాద్ నగరంలోని త్యాగరాయ గాన సభ కళా మందిరంలో ఆదివారం విద్య బోధనే దైవ ప్రార్థనగా భావిస్తున్న ఉపాధ్యాయులకు ఆర్ట్ ఆఫ్ లర్నింగ్ జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు నాద మునుల రామారావు, ప్రధాన కార్యదర్శి అభినందన, పలువురు ప్రముఖులు ఉపాధ్యాయుడు ఎండి. మోసిన్ ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తిలో భాగంగా బోధనా ప్రక్రియలో విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంతో పాటు పేద విద్యార్థులకు చేయూతనందిస్తూ, వారిని మంచి మార్గంలో నడిపిస్తూ జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం అభినందనీయం అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు ఎందరికో ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజే యాలని హితవు పలికారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మె రుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే బృహ త్ సంకల్పంతో విద్యా బోధన అందిస్తున్న ఉపాధ్యాయులకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని గుర్తు చేశారు.

**కుటుంబ సభ్యులకు, విద్య నేర్పిన గురువులకు రుణపడి ఉంటా: ఉపాధ్యాయుడు ఎండి. మోసిన్**

రాష్ట్రస్థాయిలో తనకు మొట్టమొదటిసారి అవార్డు రావడం అదృష్టంగా భావిస్తున్నాను.పిల్లల పెంపకం అనేది కుటుంబ సభ్యులపై ఆధారపడి ఉంటుంది.కుటుంబ సభ్యులు ఎలా ఉంటే పిల్లలు కూడా అలాగే ఉంటారు.కావున నన్ను ప్రోత్స హించిన కుటుంబ సభ్యులకు, విద్య నేర్పిన గురువులకు ఎల్ల ప్పుడూ ఉంటాను.అవార్డు పొందిన విద్యార్థులకు, తోటి ఉపాధ్యాయులకు,స్నేహితులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత కర్ర సాము శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉదయం ప్రభుత్వ కళాశాల మైదానంలో ఉచిత కర్ర సాము శిక్షణ అందిస్తున్నట్లు హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ తిరుమల తెలిపారు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు 180 మందికి కర్ర సాములో శిక్షణ అందించినట్లు తెలిపారు మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతు మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు ఆత్మరక్షణ విద్యగా వర్కింగ్ ఉమెన్స్ కోసం ఉచితంగా శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు ప్రస్తుతం 40 మందికి శిక్షణ కొనసాగుతున్నదని తెలుపుతూ మరో కొత్త బ్యాచ్ వచ్చే ఆదివారం నుండి మొదలౌతుందని తెలిపారు ఆసక్తి కల్గిన బాలికలు మహిళలు 12 సంవత్సరాల వయస్సు నుండి 50 సంవత్సరాల వయస్సు కల్గిన వారు క్రింది ఫోన్ నంబర్లలో 8500658808 9382397085 సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కర్ర సాము సాధన చేస్తున్న మహిళలు కె.తిరుమల కౌసల్య లహరి తంపుల గీత పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్ర స్వామి దర్శనం చేసుకున్న వరంగల్ కుడా మున్సిపాలిటీ చైర్మన్



భీమదేవరపల్లి మండల్ నీలగిరి వార్త న్యూస్ :

హనుమకొండ జిల్లా కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఆదివారం రోజున చైర్మన్ వెంకటరామిరెడ్డి దర్శనం చేసుకోవడం జరిగింది, అనంతరం దేవాలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవార్లను దర్శనం చేయించారు అనంతరం స్వామివారి చిత్రపటాలను తీర్థ ప్రసాదాలను అందజేశారుఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య , బొజ్జపూరి అశోక్ ముఖర్జీ , కేతిరి లక్ష్మారెడ్డి, సుదర్శన్ రెడ్డి, వల్లేపు మహేందర్, డబ్బా శంకర్ , కనకయ్య, వెంకటేష్ , చిదురాల స్వరూప, పూర్ణచందర్, ఆదరి రవి, నరేందర్ , గజ్జల రమేష్ , ఉసకోల ప్రకాష్ , జక్కుల అనిల్ , గజ్జల సురేష్, మాడుగుల సంపత్,కాంగ్రెస్ నాయకులు%ు% కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జికి ఘన సన్మానం

**సమాజానికి ఆదర్శంగా నిలిచిన తేజస్విని**

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా**







దేవరకొండ నీలగిరి వార్త

తల్లిదండ్రుల ప్రోత్సహం నిరంతర శ్రమ కృషి పట్టుదల సాధించాలని సంకల్పం ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేసి గొప్ప విజయాన్ని సాధించిన తేజస్విని పలువురికి ఆదర్శంగా నిలిచిందని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా అన్నారు.విజయాన్ని సాధించిన ఇటీవల కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నూతన కమిటీ ఈశ్వర్ మంగ ల కుమార్తె తేజస్విని ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎన్ హెచ్ ఆర్ సి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆడ మగ వివక్షత కొనసాగుతుందని ఆడపిల్లలను తక్కువ అంచనా వేస్తూ అన్ని రంగాల వైపు ప్రోత్సహించడం లేదని తెలిపారు అలాంటి పరిస్థితుల్లో ఈశ్వర్ తేజస్విని ప్రోత్సహించిన విధానం సాధించిన విజయం అద్భుతమైనదని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు సైతం తమ తమ పిల్లలను ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల కలలు నెరవేర్చడం కోసం సాధించిన తేజస్విని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా,నూతన కంటి ఈశ్వర్ మంగా, పెదిశెట్టి సత్యనారాయణ, బండి నరేష్ ,ముష్ని అంజన్, సీఏ మల్లేష్, తుకారం, అనిల్ యాదవ్, బొజ్జ నాయక్, బాబు నాయక్ ,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**ఇరవై ఐదు ఎకరాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ల నిర్మాణం**

**టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు, రుచికరమైన, నాణ్యతగల భోజనం అందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట రూరల్ మండలం ఇమాంపేట కస్తూర్బా గాంధీ మైనారిటీ గురుకుల పాఠశాలను రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారుగొండ వెంకటేష్ తో కలిసి ఆయన సందర్శించి అక్కడ బాలికలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో పరిశుభ్రత పాటిస్తున్న సిబ్బంది కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే మెస్ చార్జిలను ,కాస్మొటిక్ చార్జిలను పెంచారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఇరవై ఎకరాలలో పేద విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. తాను కస్తూర్బ మైనారిటి పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా సహాయం అందింస్తున్నట్లు చెప్పారు. స్ప్రెడ్ ఇండియా- సువెన్ ఫార్మా సహకారంతో ఏడు లక్షల రూపాయల వ్యయంతో పాఠశాలకు ప్రహారి గోడ నిర్మాణం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బిసి సంక్షేమ అధికారి గామయ్య, ఎస్ సి సంక్షేమ అధికారి లత, ఎస్ టి సంక్షేమ అధికారి రమేష్ నాయక్, డిఇవో అశోక్, గురుకుల పాఠశాల స్పెషల్ ఇంఛార్జ్ నారాయణమ్మ, డిసిడివో పూలన్, కౌన్సిలర్ లు మహమ్మద్ షఫి, వెలుగు వెంకన్న, రామ్మూర్తి యాదవ్, రమేష్ నాయుడు, ధర్మా నాయక్, వల్దాసు దేవేందర్ , నిమ్మల వెంకన్న, యాట ఉపేందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు విద్యా దినోత్సవం

**పునరుత్పాతక ఇంధన వనరుల అనే అంశంపై**

**విద్యార్థినిలకు వ్యాచరచన పోటీలు నిర్వహణ**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 01:

మెదక్ పట్టణంలోని పాఠశాలలో,కళాశాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, విద్యాశాఖ అధికారులు, కళాశాలలో, పాఠశాలలో ప్రజాపాలన ప్రజా విజయోత్స వాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ ఇంధన వనరులు" అనే అంశంపై నిర్వహించిన వ్యాచరచన పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు మొదటి రోజులో భాగంగా ధ్యాన్ చంద్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల కళాశాల,పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మండల విద్యాశాఖ అధికారి నీలకంఠం,అకాడ మిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, సంబంధిత ఉపాధ్యాయులతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు విద్యాదినోత్సవం 21 మండలాల్లో పునరుత్పాదక ఇందన



వనరులు అనే అంశంపై విద్యార్థినులకు వ్యాచరచన నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రధమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు మెమొంటో, ప్రశంసా పత్రాలతో సత్కరించడం జరిగిందన్నారు.విద్యార్థుల సృజనాత్మకత, ఆలోచన శక్తి అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యమని కలెక్టర్ అభివర్ణించారు.ప్రజాప్రభుత్వంలో విద్యా శాఖకు సంవత్సర కాలంలో చేసిన ప్రభుత్వ చర్యలను తెలిపి వాటిని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.పాఠశాలలకు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పన,ఉచిత విద్యుత్, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు, పండిట్స్ పీఈటీలు అప్ గ్రేడేషన్,అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జిల్లాలో 562 పాఠశాలల్లో 20 కోట్ల రూపాయల వ్యయంతో మౌలిక వసతులు మెరుగు పరచడం జరిగిందని చెప్పారు. మండల విద్యాశాఖ అధికారి నియామకం గతంలో ముగ్గురు మాత్రమే ఉన్న మండల విద్యాశాఖ అధికారులు ఇప్పుడు ప్రతి మండలానికి ఒకరు చొప్పున 21 మండలాల్లో వీరిని నియ



మించడం జరిగింద న్నారు.ఉపాధ్యా యుల బదిలీలు పదోన్నతులు నియామకాల్లో భాగంగా, 617 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని, 1681 మంది ఉపాధ్యాయు లకు బదిలీలు జరగగా డీఎస్సీ -2024 ద్వారా 270 మంది కొత్త ఉపాధ్యాయులు నియామకాలు జరిగా యన్నా రు.ఉచిత ఏకరూప దుస్తులు 78,288 మంది విద్యార్థులకు రెండు జతలు ఉచిత యాక రూపు దుస్తులు పంపిణీ చేశామన్నారు.ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ పంపిణీలో భాగంగా 8 లక్షల 2928 మంది విద్యార్థులకు 6,61,355 ఉచిత పాఠ్యపుస్తకాలు, 1,29,125 ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు,పాఠశాల నిర్వహణ గ్రాంట్ లో భాగంగా 1,51,98 వేల రూపాయలు మూడు నెలలకు గ్రాండ్ రూపంలో మంజూరు చేశారని చెప్పారు.డైట్,కాస్మెటిక్ చార్జీలు పెంపుదలలో భాగంగా డైట్ చార్జిలు గతంలో ఉన్న దానికంటే 40%అధికంగా పెంచడం జరిగిందనీ అన్నారు.కాస్మెటిక్స్ చార్జీలు గతంలో కంటే 250శాతంపెంచడంజరిగింది అన్నారు.

# కానిస్టేబుల్ కిష్టయ్య 15 వ వర్ధంతి మలిదశ ఉద్యమ తెలంగాణ అమరవీరుడు ముదిరాజ్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబరు 1:

మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో కానిస్టేబుల్ కిష్టయ్య 15 వర్ధంతిని ముదిరాజ్ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ అమరుడయ్యారని నా చావుతో తెలంగాణ రావాలని కామారెడ్డి పట్టణ నడిబొడ్డున తుపాకీతో కాల్చుకొని అసులుబాసి ప్రాణాలను బలి త్యాగం చేసుకున్న కానిస్టేబుల్ కిష్టయ్య ను ముదిరాజ్ నాయకులు అన్నారు. కానిస్టేబుల్ కిష్టయ్య 15 వర్ధంతి సందర్భంగా మెదక్ పట్టణ ములోని రాందాస్ చౌరస్తా వద్ద ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మీడియాతో కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహాన్ని ప్రతి మండల కేంద్రల వద్ద ఆయన విగ్రహాని ఏర్పాటు చెయ్యాలని చెప్పారు. ప్రభుత్వం తెలంగాణ కోసం



ప్రాణ త్యాగం చేసిన ముందు తరాలకు తెలియజేయ్యాలని తెలిపారు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ తెలంగాణ సాధనలో ముఖ్యభూమికగా అన్నారు.తెలంగాణ ఉద్యమం కోసం నా చావు ఆఖరి చావు కావాలనీ అన్నారు. అయన ప్రాణత్యాగాన్ని తెలంగాణ ప్రజలు మరువలేనిదని చెప్పారు.తొలి అమరవీరుడు అయ్యన్న కిష్టయ్య ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బాండ్ వద్ద ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. అయన త్యాగాన్ని గుర్తిస్తూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన ముదిరాజ్ బంధువులు ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మన ముదిరాజ్ మహా సభ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి సంతోష్, బండ నరేందర్ ముదిరాజ్, శివరాజ్ ముదిరాజ్, గోవిందరాజ్,ముదిరాజ్ భీమరి కుమార్, కిషోర్,పురం హరిప్రసాద్,చింతల రవీందర్ శ్రీనివాస్, మంద వెంకటేష్, అల్లుడు విజయ్ ముదిరాజ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన కల్పించిన విద్యార్థినులు



నీలగిరి వార్త గరిడేపల్లి :

హైదరాబాద్ మల్లా రెడ్డి విశ్వ విద్యాలయానికి చెందిన బి.ఎస్.సి వ్యవసాయ విద్యార్థి నులు ఆదివారం గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి లో రైతుల పొలాలను సందర్శించారు.అనంతరం విద్యార్థినులు పొలాల్లో దిగి వరి విత్తనాలను చల్లారు .రైతులకు వరి విత్తన శుద్ధి చెయ్యడం వల్ల కలిగె ప్రయోజనాల గురించి వివరించారు.విద్యార్థినులు .గీతిక హరిణి కృష్ణవేణి నందిని హిరణ్మయి లావణ్య మేఘన శ్రీవర్ష కారింగుల శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల గొంతుకగా పనిచేస్తా

**గత పాలకులు గ్రాడ్యుయేట్స్‌కు చేసిందేమిలేదు**

**తెలంగాణ స్వరాజ్యం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నాచారం చంద్రశేఖర్**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 01:

త్వరలో రాబోయే ఉమ్మడి మెదక్,నిజామాబాద్, కరీంనగర్,ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా తెలంగాణ స్వరాజ్యం పార్టీ నుంచి పోటీచేస్తున్నట్లు పార్టీ వ్యవస్థాపకులు నాచారం చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ లోని ద్వారకా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకర్లతో అయన మాట్లాడారు.మెదక్ పట్టణానికి చెందిన తాను కరోనా సమయంలో వేక్ అప్ ఆర్గనైజేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.ఓటరు నమోదు చేయని అభ్యర్థులు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు.గత పాలకులు పట్టభద్రులను,నిరుద్యోగ యువతను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి హడావిడి చేసి పవర్ లోకి వచ్చాక కన్నెత్తి చూడటం లేదన్నారు. మండలి లో ఏనాడూ నిరుద్యోగుల గురించి ప్రస్థావించిన పాపాన



పోలేదన్నారు. పట్టభద్రులు తమ ఆలోచన విధానాన్ని మార్చుకొని వారి కోసం చట్ట సభల్లో గళం విప్పే అభ్యర్థిని గెలిపించు కోవాలన్నారు. తాను ఎమ్మెల్సీ అభ్యర్థి గా బరి లో ఉంటున్నానని, వారి గొంతుకగా పనిచేస్తానన్నారు. డబ్బు సంచులతో నిరుద్యోగులను మభ్యపెట్టేందుకు కార్పొరేట్ పెట్టుబడుదారులు వస్తున్నారని, వారి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. తన వద్ద డబ్బులు లేకపోయినా పట్టభద్రుల కోసం ప్రశ్నించే తత్వం ఉందన్నారు.వారి హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటాలు చేయడానికైనా సిద్ధంగా ఉన్నానన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతగా తనకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశం లో తెలంగాణ స్వరాజ్యం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగల్ల సందీప్ కుమార్,జిల్లా నాయకులు రవి,కిషోర్, ప్రభాకర్, బాలు,సాయిరాం,ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు



నీలగిరి వార్త, సూర్యాపేట:-

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని డిసెంబరు 3వ తేది మంగళవారం నాడు ఉదయం 9 గంటలకు దివ్యాంగుల అవగాహన ర్యాలీ సూర్యాపేట కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహిస్తామని జిల్లా మహిళా, శిశు, వయో వృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ అధికారి నర్సింహరావు తెలిపారు. ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుతామని వెప్పారు. కావున ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ దివ్యాంగుల సంఘాల వారు మరియు జిల్లాలలోని దివ్యాంగులు అందరూ పాల్గొని ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమము ను విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు

**పూలమాలలు వేసి నివాళులర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు**

**ముదిరాజ్ సంఘం భవనానికి 5,00000 మంజూరు చేయిస్తా**


**మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ**

**మరింత అభివృద్ధి సాధించడం కోసం ఎమ్మెల్యేతో సంప్రదించి కృషి చేస్తా మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ స్వప్న కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి అమ



రుడైన కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ ఆత్మ బలిదానాన్ని తెలంగాణ సమాజం ఉన్నంతవరకు మరిచిపోదని దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు అన్నారు. కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం దేవరకొండ పట్టణంలో ముదిరాజ్ భవనంలో ఆయన వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించి తెలంగాణ కోసం పోరాడుతున్న వారిపై లాఠీలు ఝుడిపించాల్సిన పరిస్థితి వచ్చిందని గ్రహించి తన ఆత్మహత్య ద్వారా తెలంగాణ స్వప్నం కల నెరవేరాలని తుపాకీతో కాల్చుకొని అమరుడైన అమరుడైనాడని తెలిపారు . ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాస మల్ల నాగయ్య మాట్లాడుతూ ముదిరాజుల ఆత్మగౌరవానికి ప్రతికగా నిలిచిన కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ ను కీర్తించుకుంటూ తమ సమాజం తెలంగాణలో ఏర్పాటులో అగ్రభాగాన నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జింకల లింగమయ్య ,జిల్లా కార్యవర్గ సభ్యులు జింకల రవి, దేవరకొండ పట్టణ నాయకులు తూటుపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ పంగ అజయ్, కార్యదర్శి జింకల మధు, నీల వెంకటయ్య రెడ్డి శ్రీను ,జింకల రాములు, ఏదుల విజయ్, ల్యాబ్ శ్రీను, కాటమోని రాము, తోటపల్లి రాంబాబు ,పుట్ట శ్రీను, వలమోని అంజయ్య, యాదగిరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన సభకు తరలిన మల్కాజిగిరి నాయకులు

**మల్కాజిగిరి చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరిన మాల సంఘ నేతలు**




మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన మాలల సింహ గర్జనకు మల్కాజిగిరి మాల సంఘ నాయకులు రావుల అంజయ్య ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మల్కాజ్గిరి చౌరస్తా నుండి ర్యాలీగా బయల్దేరి ఆనంద్ బాగ్ లోని డాక్టర్. బి ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా నేరేడ్మెట్ చౌరస్తా మీదుగా పరేడ్ గ్రౌండ్ కు తరలి వెళ్లారు. ఈ సభకు ఉపేందర్, గంగాధరి కృష్ణ , గణేష్, నీలం సతీష్, అశోక్, ఏఎస్ లక్ష్మణరావు, హరి చరణ్, జీఎం రమేష్, ఏమేం కృష్ణారావు, ఏ రాజు, బియ్యం రాజారామ్,జంగిలి శివకుమార్, ఎలిమెల ప్రశాంత్, కృష్ణమూర్తి, గడ్డం వినోద్, బివి మనోజ్, ఇంకే సాయికృష్ణ, భారీగా తరలి వెళ్లారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**- మానవత్వం చాటుకున్న హైమద్ కూడా డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు**



హైమద్గూడా నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్ ::

హైమద్గూడ డబుల్ బెడ్రూమ్ 13వ బ్లాక్ అధ్యక్షురాలు కె.మంజుల ఫ్లాట్ నెంబర్ లో నివాసం ఉంటున్నారు. వారి కుమారుడు కొద్ది రోజుల క్రితం తార్నాకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు, ఈ విషయం తెలుసుకున్న మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈగ శ్వేతా,రాజు దంపతులు కలిసి బాధితులకు అండగా నిలిచి 3000 రూపాయలు అర్థికసహాయం చేయడానికి ముందుకు వచ్చి మిగతా బ్లాక్ సభ్యులకి స్ఫూర్తిగ నిలవడంతో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులంతా కలిసి తమవంతుగా 63,000 రూపాయలు సేకరించి మొత్తం 66,000 రూపాయలను నిన్న బాధితులను కలిసి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అహ్మద్ గుడా డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు మాట్లాడుతూ ఎవ్వరికి ఎలాంటి అపద వచ్చిన మేమందరం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తమ వంతుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ సముదయాలోని అని బ్లాకుల అధ్యక్షులు , సలహాదారులు, కార్యదర్శులు, క్యాషియర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కన్నడ బుల్లితెర నటి ఆత్మహత్య?



శేరిలింగంపల్లి నీలగిరి వార్త డిసెంబర్ 01

గచ్చిబౌలిలో కన్నడ బుల్లితెర నటి ఈరోజు సాయంత్రం ఆత్మహత్య చేసుకొంది. కన్నడలో చాలా సీరియల్స్‌లో నటించిన యాంకర్ శోభిత ఆత్మహత్య చేసుకుని మరణించినట్టు తెలిసింది . సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అయిన భర్తతో కలిసి గచ్చిబౌలిలో నివాసం ఉంటోంది. కన్నడలోని పలు సీరియల్ లో నటించిన శోభిత వివాహం చేసుకుని హైదారాబాద్ షిఫ్ట్ అయి గచ్చిబౌలిలో కొంతకాలంగా నివాసం ఉంటోంది. శోభిత ఆత్మహత్య కు గల కారణాలు శోభిత కుటుంబ సభ్యులు బయట పెట్టడం లేదు కుటుంబ సభ్యులు. శోభిత మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.రెండు ఒండ్ల మూడు, ఏటీఎం, ఒక్క కథే కెల్తా, జాక్‌పాట్, అపార్ట్‌మెంట్ టు మర్డర్, వందన వంటి కర్ణాటక సినిమాల్లో నటించింది శోభిత.అలాగే బ్రహ్మగంతు, నీనిదలేలో సీరియల్స్ లో కూడా ఆమె నటించింది. గచ్చిబౌలి లో శ్రీరామ్ నగర్ కాలనీ లో భర్త సుధీర్ తో కలిసి నివాసం ఉంటోంది నటి శోభిత(32). ఈ రోజు తాను ఉంటున్న ఇంట్లోనీ సీలింగ్ ఫ్యాన్ కు చీర తో ఊరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడింది. ఈ కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియ వలసి ఉంది, గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపి భారీ బైక్ ర్యాలీ

**రైతు పండుగ అని కాంగ్రెస్ నాయకులు పండుగ చేసుకున్నారు**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను చెప్పి ప్రజలను మోసం చేసింది**

**పాతోడు పోయిండు కొత్తోడు వచ్చిండు**

**బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండు మధ్యన యుద్ధం బిజెపి పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు**

**బిజెపి పార్టీ ప్రజల పక్షాన నిలబడి తన పని తాను చేసుకుంటూ పోతుంది**

**వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్సి మోర్చా తెలంగాణ. పెద్దింటి నవీన్ కుమార్ ర్యాలీలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి**




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని, మోమిన్ పెట్, మర్పల్లి, బంటారం, కోటిపల్లి మండల మీదుగా ధరూర్ మండలం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వికారాబాద్ జిల్లాలోని బసవేశ్వర ఎమ్మార్పీ చౌరస్తా వరకు వికారాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర కార్యదర్శి ఎస్సి మోర్చా తెలంగాణ పెద్దింటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భారిక ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా నుండి భారీ ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రజలకు ఎలాంటి పథకాలు అందలేవని 6 గ్యారంటీలు అనే దొంగ ముచ్చట్లు చెప్పి ప్రభుత్వం ఏర్పరచుకొని ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో రాష్ట్రం నుండి ఎలాంటి నయా పైసా కూడా వికారాబాద్ కు రాలేదని కేంద్రం నుండి. కరెంటు సిసి రోడ్లు స్మశాన వాటికలకు మరుగుదొడ్లకు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నుటికో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు ఆదాయాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. మొన్న జరిగిన రైతు పండుగ అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వేదిక రైతులకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నాయకులై పండుగ చేసుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, శివ రాజ్, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు, పండు గౌడ్, కేపీ రాజు, అమరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను చెప్పి ప్రజలను మోసం చేసింది

**రైతు పండుగ అని కాంగ్రెస్ నాయకులు పండుగ చేసుకున్నారు**

**పాతోడు పోయిండు కొత్తోడు వచ్చిండు**

**వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్సి మోర్చా తెలంగాణ. పెద్దింటి నవీన్ కుమార్ ర్యాలీలో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని, మోమిన్ పెట్, మర్పల్లి, బంటారం, కోటిపల్లి మండల మీదుగా ధరూర్ మండలం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వికారాబాద్ జిల్లాలోని బసవేశ్వర ఎమ్మార్పీ చౌరస్తా వరకు వికారాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర కార్యదర్శి ఎస్సి మోర్చా తెలంగాణ పెద్దింటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో భారిక ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా నుండి భారీ ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రజలకు ఎలాంటి పథకాలు అందలేవని 6 గ్యారంటీలు అనే దొంగ ముచ్చట్లు చెప్పి ప్రభుత్వం ఏర్పరచుకొని ప్రజలను మోసం చేశారని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో రాష్ట్రం నుండి ఎలాంటి నయా పైసా కూడా వికారాబాద్‌కు రాలేదని కేంద్రం నుండి. కరెంటు సిసి రోడ్లు స్మశాన వాటికలకు మరుగుదొడ్లకు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నుటికో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు ఆదాయాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. మొన్న జరిగిన రైతు పండుగ అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వేదిక రైతులకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ నాయకులై పండుగ చేసుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్య లు సదానంద రెడ్డి, శివరాజ్, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు, పండు గౌడ్, కేపీ రాజు, అమరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.

## జన సేన చందానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉలిసి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో జనసేన పార్టీ చందానగర్ ప్రధాన కార్యదర్శి ఉలిసి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆయన నివాసమందు , జనసేన పార్టీ కార్య కర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇం దులో భాగంగా వివిధ పార్టీలకు సంబంధించినటు వంటి కార్య కర్తలు, నాయకులను జనసేన పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి అలాగే చందానగర్ డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్ అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గ వివిధ డివి జన్ అధ్యక్షులు జనసేన సీనియర్ నాయకులు మరియు జన సైనికులు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఉలిసి శ్రీనివాసరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ డాక్టర్ మాధవ రెడ్డి ఆదేశాల మేరకు జనసేన పార్టీ శేర్లింగంపల్లి లో బలోపేతం




చేసే దిశగా, రాబోయే రోజుల్లో తప్పకుండా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన నిలబడుతూ వచ్చే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకగా నిలుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వరుణ్ , రవితేజ, కనకయ్య నాయుడు ,రామకృష్ణ ,సాయి, శివ పంతం శ్రీరంగా, అడబాల వెంకట్, మండలి సాయి గోవింద నాయుడు, వెంకట్ రావు, అశోక్ బాబు ఇతర జనసైనికులు వీర మహిళలు పాల్గొనడం జరిగిందని తెలిపారు.

## ఎలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలు అభినందనీయం: బండి రమేష్




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఎలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలు అభినందనీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని పార్టీ కార్యాలయంలో పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమేష్ హాజరై నిర్వాహకులను అభినందించారు ప్రస్తుత సేవలు భవిష్యత్తులోనూ కొనసాగాలని అవి పేద ప్రజలకు మరింతగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మువ్వ.సత్యనారాయణ శివ చౌదరి, రమణ, వాసు మరియు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు నిర్వహించిన పూడూరు మండల ఉపాధ్యాయులు

**పూడూరు మండల వివిధ పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు రావడం జరిగింది**

**ముఖ్య అతిథులుగా ఏ ఏ పి సి చైర్మన్ రత్నమ్మ పాల్గొన్నారు**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజా పాలన ఉత్సవాలు భాగంగా పూడూరు మండలం వికారాబాద్ జిల్లా నందు పునరుద్ధరింప దగిన శక్తి వనరులు అనే అంశంపై మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించడమైందని గెలుపొందిన వారికి విద్యార్థులకు బహుమతులు ప్రచారం చేయడం జరిగిందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిహెచ్ఎస్ పూడూరు పాఠశాల ఏఐపిసి చైర్మన్ రత్నమ్మ హాజరైనారు. ఈ కార్యక్రమంలో పూడూర్ ఎంఈఓ వి సాయిరెడ్డి నిర్వహించగ ఆధీనంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి చనుగోలు హాజరైన సహాయ సహకారాలు అందించారు మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు అన్ని పాఠశాల నుండి ఒక్కొక్కరిగా పాఠశాల నుండి ఉపాధ్యాయులు హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం మైనదిని పేర్కొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తీకమాసం అమావాస్య దీపాలు



దేవరకొండ నీలగిరి వార్త

కార్తీక మాసం చివరి అమావాస్య పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం శివలింగానికి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెల మాసంగా దేవాలయంలో అత్యంత వైభవ్వేతంగా కార్తీక మాసం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శనివారం సాగర తీరాన గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులు గంగ దీపాలను వెలిగించారని తెలిపారు. కార్తీక మాసంలో సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్యం శిష్య బృందం భక్తి కీర్తనలు వేదమంత్రాలతో దేవాలయం



దీపాలతో అలంకరించబడ్డాయి అని ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలు ఓంకారేశ్వర స్వామి ఆకారంలో దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,కోశాధికారి కొత్త సుబ్బారావు, ఆలయ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఐ జి కాలనీలో దొంగతనం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఇంటి తాళాలు పగలగొట్టి 15 తులాల బంగారం దొంగతనానికి గురైన సంఘటన రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది భారతి నగర్ డివిజన్ పరిధి ఎల్ఐజి కాలనీలో నివాసం ఉంటున్న గైక్వాడ్ శ్రీను బొంబే కాలనీలో ఉంటున్న తల్లిదండ్రుల నివాసానికి భార్య అర్చన తో కలిసి శనివారం రాత్రి వెళ్లారు. తిరిగి ఆదివారం ఉదయం తొమ్మిది గంటల సమయంలో ఎల్ఐజి కాలనీలో ఇంటికి వెళ్లి చూడగా 15 తులాల బంగారం ఇంటి తాళం పగలగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కార్తీక వనభోజనాల సందడి



హయత్ నగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 1):

హయత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు శివగౌని అంజలి గౌడ్ అధ్వర్యంలో అదివారం ఆటోనగర్ లోని హరిణ వనస్థలి జాతీయ పార్క్ ( డీర్ పార్క్ )లో కార్తీక వనభోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తన మిత్రులు లక్ష్మి, రజిత,రేణుకా, సత్య,సౌజన్య లు వారి కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహించారు. అనంతరం సాముహిక భోజనాలు చేశారు.



## విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలి



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్ :

మండల పరిధిలో స్థానిక ఎన్ఎస్పి క్యాంపు ఉన్నత పాఠశాలలో గణిత టాలెంట్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు మండల పరిధిలోని అన్ని రకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో విజేతలుగా తెలుగు మీడియంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగడ్డ విద్యార్థులు సిహెచ్ .శ్రావ్య ప్రథమ స్థానం మరియు కే.సందీప్ ద్వితీయ స్థానం సాధించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకుంటే సులభంగా విజయాలు సాధించవచ్చని తెలిపారు. తదనంతరం వీరిని మెమోంటో ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు అలవాల మురళి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడబోయిన అర్జున్





నీలగిరి వార్త/ డిసెంబర్ 1 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

సీఎం రేవంత్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇచ్చిన మాట ప్రకారం బీసీ కుల గణనకు ప్రభుత్వం సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు, గ్రామపంచాయతీ ఎన్నికల్లో 50% రిజర్వేషన్ ప్రకటించి బీసీలకు సముచిత స్థానం కల్పించాలని ఈ సందర్భంగా వారిని కోరారు వారి వెంట బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్ తదితర బీసీ నాయకులు ఉన్నారు.

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా 2కే రన్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో 2కె రన్ కామారెడ్డి మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం నుండి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వరకు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా 2కె రన్ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జైపాల్ రెడ్డి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి శ్రీ జగన్నాథం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ సుధాకర్ , అథ్లెటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి మరియు ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది మరియు స్పోర్ట్స్ పర్సన్స్ సుమారుగా 200 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## పట్టణ భీమేశ్వర మేదరి సంఘం ఆధ్వర్యంలో రాకేష్‌కు సన్మానం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకం కాబడ్డ కనికరపు రాకేష్ ను పట్టణ భీమేశ్వర మేదరి సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమేశ్వర మేదరి సంఘం అధ్యక్షులు కనికరపు దేవయ్య ప్రధాన కార్యదర్శి కనికరపు వెంకటేశం ఉపాధ్యక్షులు కనికరపు అరవింద్ కోశాధికారి కనికరపు తిరుపతి ప్రచార కార్యదర్శి కనికరపు అనిల్ కనికరపు రాజనర్సు కనికరపు రాజయ్య గుల్ల రాజయ్య కనికరపు లచ్చయ్య కనికరపు రవి కనికరపు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి



**గ్యాస్ పైప్, రెగ్యులేటర్ ను నిత్యం చెక్ చేసుకోవాలి**

**మహిళలకు వంటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసిన ఇండేన్ గ్యాస్ అసిస్టెంట్ మేనేజర్ అంకుర్, డీలర్ తోట శ్యామ్ ప్రసాద్**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

గ్యాస్ సిలిండర్ వాడకంలో మహిళలు తగిన జాగ్రత్తలు పాటించాలని, ఇండేన్ గ్యాస్ అసిస్టెంట్ మేనేజర్ అంకుర్ అన్నారు. స్థానిక సిద్దార్థ స్కూల్ నందు ఇండేన్ గ్యాస్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన వంటల పోటీలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు నిత్యం అప్రమత్తంగా వుండాలని, గ్యాస్ పైప్, రెగ్యులేటర్ ను చెక్ చేసుకుని , పైప్ లైన్ దెబ్బతింటె మార్చుకోవాలని అన్నారు. మహిళలకు సిలిండర్ లు, స్టౌలు సమకూర్చి వంటల పోటీలను నిర్వహించిన మహిత ఇండేన్ గ్యాస్ డీలర్ తోట శ్యామ్ ప్రసాద్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు తమ ఇంటి వద్దకు వచ్చే గ్యాస్ డెలివరీ సిబ్బంది నిర్వహించే సేఫ్టి చెక్ లో పాల్గొని సురక్షితమైన వంట గ్యాస్ వాడకంలో భాగస్వాములు కావాలని అన్నారు. గ్యాస్ లీకేజ్ జరిగినట్లయితే వెంటనే తమ ఏజన్సీ కి ఫోన్ చేయాలని, లేదా 1906 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన వంటల పోటిలో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు గ్యాస్ స్టవ్ ను బహుమతి గా అందజేసినారు. ప్రథమ బహుమతి శైలజ, ద్వితీయ బహుమతి మౌనిక, త్రతీయ బహుమతి ని హారిక సాధించారు. వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. పలువురు గ్యాస్ డెలివరీ సిబ్బంది కి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిహెచ్ రోజా, రాజేశ్వర్, సోమయ్య, గోపాల్, శారద, ఈశ్వర చంద్ర, ప్రవీణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కు అందజేత



గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 1:

ప్రతి పేదవాడి ఆరోగ్య భద్రతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, సీఎం సహాయనిధి పథకం పేదలకు వరంలా మారిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ వీరమల శ్రీశైలం గౌడ్ అన్నారు. గట్టుప్పల్ మండలంలోని తేరటుపల్లి గ్రామానికి చెందిన గౌరిగ అనూష తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 2,50,000₹(రెండు లక్షల యాభై వేల రూపాయల) చెక్కును కాంగ్రెస్ నాయకులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ వీరమల శ్రీశైలం, గిరి సత్తయ్య, అక్కినపల్లి వీరయ్య, బెదరకోట శ్రీనివాసులు, గిరి శంకర్, బండారి అంజనేయులు, పగిళ్ల కోటి, బండారి వెంకన్న, గౌరిగ స్వామి, బొట్ట పెద్దులు,బోయపల్లి సత్తయ్య, పేరువాళ్ళ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తీకమాసం అమావాస్య దీపాలు



దేవరకొండ నీలగిరి వార్త

కార్తీక మాసం చివరి అమావాస్య పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం శివలింగానికి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెల మాసంగా దేవాలయంలో అత్యంత వైభవ్వేతంగా కార్తీక మాసం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శనివారం సాగర తీరాన గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులు గంగ దీపాలను వెలిగించారని తెలిపారు. కార్తీక మాసంలో సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్యం శిష్య బృందం భక్తి కీర్తనలు వేదమంత్రాలతో దేవాలయం దీపాలతో అలంకరించబడ్డాయి అని ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలు ఓంకారేశ్వర స్వామి ఆకారంలో దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్య వైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,కోశాధికారి కొత్త సుబ్బారావు, నీల రవికుమార్, ఆలయ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర హై కమాండ్ పిలుపుమేరకు గురుకుల బడిబాట కార్యక్రమంలో భాగంగా వేములవాడ బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పట్టణంలోని బీసీ ఎస్సీ మైనారిటీ గిరిజన మహిళ బాలుర గురుకుల పాఠశాలాల సందర్శణలో భాగంగా పాఠశాల లోపటికి అనుమతి లేకపోవడంతో గేటు బయాటే ఉండి విద్యార్థి నాయకులు విద్యార్థులు ఎదుర్కొన్నటువంటి సమస్యలను అధ్యాపక బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ బిఆర్ఎస్వి గురుకుల బాట సిరిసిల్ల జిల్లా ఇంచార్జి వెంగళ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే గురుకుల పాఠశాలలో గత 10 సంవత్సరాల నుండి కెసిఆర్ గ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా 11నెలలోనే దాదాపు 800 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్తో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇందులో ఇప్పటికి 49 మంది మృతి చెందగా 28 మంది విద్యార్థులు ఆత్మ హత్య చేసుకోవడం బాధాకరమన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైనటువంటి విద్యతోపాటు భోజనాన్ని అందించడం జరిగిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటివరకు ఈ ప్రభుత్వం విద్యా శాఖ మంత్రి గాని సాంఘిక శాఖ మంత్రి గారిని ఇప్పటి వరకు నియమించలేదని ఇది ఈ ప్రభుత్వానికి విద్యా మీద విద్యార్థుల మీద ఉన్న చిత్త శుద్ధి వాపోయారు

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్వి నాయకులు పోతు అనిల్ నాయకులు దుర్శెటి ప్రేమ్ చారీ పర్వేజ్ మంతే సందీప్ కొమిరే వెంకట సాయి తుమ్మల దిలీప్ అరుణ్ శంకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ సివిల్ జడ్జిగా ఎన్నికైన నూతన గంటి తేజస్విని సన్మానించిన భరత్ నగర్ వాసులు





నీలగిరి వార్త, కొండమల్లెపల్లి:

భరత్ నగర్ కుటుంబ సభ్యులు నూతనగంటి ఈశ్వర్ అలివేలు మంగ దంపతుల కూతురు తేజస్విని ఎల్.ఎల్.బి పూర్తిచేసి మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంగా భరత్ నగర్ కుటుంబ సభ్యులందరూ ఘనంగా సన్మానించడం జరిగింద. ఈ సందర్భంగా తేజస్వి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి వారి తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు మాడుగుల యాదగిరి, వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, కొరివి శ్రీనివాస్, చందా వెంకటేశ్వర్లు, రామావత్ రవి, వార్డు మెంబర్ కొడదల వెంకటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



గట్టుప్పల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 1:

గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్నె గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆకారపు లక్ష్మణ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న గట్టుప్పల్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు యువకిశోరం రావుల రమేష్ ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. 5000 రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరాలు ఉన్న సహాయం చేస్తానని కుటుంబానికి హామీ కల్పించారు. సేవా భావాన్ని అలవర్చుకుంటేనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. వీరి వెంట పార్టీ యూత్ నేతలు ఉన్నారు.

## లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కరపత్రిక ఆవిష్కరణ



గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 1:

గట్టుప్పల మండలంలోని తేరటుపల్లి పెద్దమ్మ గుట్టపై ఈనెల 26, 27 తేదీలలో జరిగే శ్రీ లక్ష్మీ గోదా సమేత చెన్న కేశ్వర స్వామి అష్టాదశ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రికలను ఆదివారం ఆలయ కమిటీ, గ్రామ పెద్దల సమక్షంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆవిష్కరించారు. ఉత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాల్సిందిగా పిలుపునిచ్చారు.

## ఉత్తమ బ్లడ్ మోటివేటర్ అవార్డు అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు జమీల్ అహ్మద్



ఎల్లారెడ్డి , నీలగిరి వార్తా

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తాడ్వాయి మండలకేంద్రం సంగోజి వాడి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయు డిగా విధులు నిర్వహిస్తున్న రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు జమీల్ అహ్మద్ ఉత్తమ బ్లడ్ మోటివేటర్ అవార్డును అందుకున్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆయనకు అవార్డును అందజేశారు అవార్డు అందుకున్న జమీల్ అహ్మద్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ దీనికి సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యశాల ప్రొఫెసర్ డాక్టర్ ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిఎంగా బాధ్యతలు స్వీకరించిన వీసం కృష్ణ



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 1

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నూతన జియంగా ఆదివారం వీసం కృష్ణయ్య బాధ్యతలను స్వీకరించారు. ఆయన తన చాంబర్లో సతీ సమేతంగా వేద పండితులతో పూజా కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలను స్వీకరించి ఉన్నతాధికారులు ఉద్యోగులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ఇల్లందు ఏరియాలో ఓసిల ద్వారా బొగ్గును వెలికి తీసి 2024 25 సంవత్సరానికి గాను సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి బొగ్గు ఉత్పత్తిని చేస్తామని అన్నారు. ఇల్లందు ఏరియాలోని అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తానని, నూతన బొగ్గు బావులు తీసి బొగ్గుకు పుట్టినిల్లు అయిన ఇల్లందుకు పూర్వవైభవం తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం బొల్లం వెంకటేశ్వర్లు జిఎం ఆఫీస్ అధికారులు గుర్తింపు సంఘం నాయకులు ప్రాతినిధ్య సంఘం నాయకులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబరు 1:
సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం పట్టణ నాయకులు దొడ్డ డానియల్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయిన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించే బాధ్యత పార్టీ కేడర్ పైన ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను వెంటనే తిప్పి కొట్టాలని అన్నారు. గత ప్రభుత్వంలో కబ్జాలు దందాలు జరిగాయని అధికారులను సక్రమంగా పనిచేయనియ లేదన్నారు. ఈ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదని అధికారులంతా వారు వారి విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీ పాషా, కాంగ్రెస్ నాయకులు ఎండి జాఫర్, మడుగు సాంబమూర్తి, బోల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మండల రాము, మహిళా నాయకురాలు సౌజన్య, గోచికొండ శ్రీదేవి వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల నేత న్యాయవాది శంకర్ ఆకస్మిక మృతి



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 1:
నగరానికి చెందిన, ప్రముఖ సీనియర్ న్యాయవాది, పౌర హక్కుల సంఘం నేత చల్లా శంకర్ (70) శనివారం అర్ధరాత్రి సమయం దాటిన తర్వాత గుండెపోటుతో మృతి చెందారు. శనివారం రాత్రి 8 గంటలకు సమయంలో ఒంట్లో కాస్త నలతగా ఉందని మెడికల్ షాప్ కి వెళ్లి టాబ్లెట్ తెచ్చుకొని వేసుకున్నాడు. ఆరోగ్యపరంగా కాస్త ఇబ్బందిగా ఉండటం చేత ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. శంకర్ సిపిఐ ఎంఎల్ జనశక్తి పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆయన ఉన్నత పాఠశాల విద్యాభ్యాసం ఇంటర్మీడియట్ డిగ్రీ విద్యాభ్యాసం ఖమ్మంలోని సాగింది. పాఠశాల విద్యార్థి దశలోనే సమాజంలో జరుగుతున్న అక్రమాలపై తీవ్రంగా స్పందించారు. ఖమ్మంలో డిగ్రీ పూర్తి చేసుకున్న అనంతరం ఆయన వరంగల్ లో లా పూర్తి చేశారు అనంతరం ఉస్మానియా హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేశారు. పిడిఎస్యు వ్యవస్థాపకుల లో ఒకరు. జిల్లాలో ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా ఆయన పని చేశారు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన జైలు జీవితాన్ని అనుభవించారు. 1985లో ఖమ్మం కోర్టులో న్యాయవాదిగా నమోదు చేసుకొని ప్రముఖ సీనియర్ న్యాయవాది పోట్ల వేణు వద్ద జూనియర్గా ఐదు సంవత్సరాలు పాటు పనిచేశారు. న్యాయవాదిగా పని చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరహక్కుల సంఘం లో క్రియాశీలకంగా బాధ్యతలు నిర్వహించారు. నక్సలైట్ ఉద్యమాలకు సంబంధించిన కేసులను ఆయన చేపట్టి వాదించారు. ఆదివాసి హక్కుల విషయంలోనూ. ఎన్కౌంటర్ల విషయంలోనూ దివంగత పౌరహక్కుల నేతలు కన్నాభిరామన్, బాలగోపాల్ తదితర ప్రముఖ నాయకులతో కలిసి పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా టాడా కేసును ఎదుర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి అనేక కేసులను ఎదుర్కొని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన శంకర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని పలువురు ప్రముఖులు శంకర్ నివాసంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో పేర్కొన్నారు. సాయంత్రం జరిగిన అంత్యక్రియలలో రాజకీయాలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.

## వ్యవసాయ భూముల ప్రాధాన్యతను కాపాడండి

### కార్పొరేట్ల భూమి కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
### డిసిఐసి ( కన్స్యూమర్ రెడ్రె సెల్) అధ్యక్షులు చంద్రశేఖర రావు.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
కార్పొరేట్ సంస్థలు తమ ఆదాయ పన్నుల లెక్కల కోసం వేలాది ఎకరాలు వ్యయసాయ భూములను కొనుగోలు చేయడం, తద్వారా వ్యవసాయ రంగం నష్టపోతుండడం పై హైదరాబాద్ జిల్లా డిసిఐసి ( కన్స్యూమర్ రెడ్రెసెల్ ) అధ్యక్షులు చంద్రశేఖర రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పద్ధతుల వల్ల భూమి వ్యవసాయ ఉత్పత్తులకు అందుబాటులో లేకుండా పోవడంతో పాటు, దేశ ఆహార భద్రతపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలు ఆదాయపు పన్నుల చట్టాల్లో అభ్యమయ్యే ఉపశమనం కోసం వ్యవసాయ భూములను భారీ స్థాయిలో కొనుగోలు చేస్తున్నాయి. అయితే ఈ భూములను వ్యవసాయ పనులకు ఉపయోగించకుండా, భవిష్యత్తులో వాణిజ్య వినియోగానికి తారుమారు చేస్తూ, భారీగా నగరాల పక్కన భూములను నిల్వ చేస్తుండటం ఒక సమస్యగా మారింది. వ్యవసాయ భూములు కార్పొరేట్ సంస్థల ఆధీనంలోకి వెళ్లడం వల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గి, మార్కెట్లో సరపరా తగ్గడం, తద్వారా ధరలు పెరగడం సాధారణమైంది. ఇది సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెంచుతుంది. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులు భూమి కోల్పోతే,వలసలు పెరుగుతాయి. ఇది పల్లెల అభివృద్ధిని దెబ్బతిస్తుంది అని పేర్కొన్నారు. వ్యవసాయ భూములను అన్య వినియోగానికి మార్చడం వల్ల పర్యావరణ సమతూల్యత దెబ్బతింటుంది. మట్టి నాణ్యత తగ్గి నీటి వినియోగం పెరగడంతో భావితరాలకు మరిన్ని కష్టాలు ఎదురయ్య ప్రమాదం ఉందన్నారు. భూములను కార్పొరేట్ సంస్థల నుండి స్వాధీనం చేసుకొని, ప్రభుత్వమే వాటిని యువతకు రైతులకు అందజేయాలని కోరుతున్నారు. ఈ భూములను సేంద్రియ వ్యవసాయం కోసం ఉపయోగించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. సేంద్రియ వ్యవసాయం దేశ ఆహార భద్రతను మెరుగుపరచడమే కాకుండా, ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులకు దోహదం చేస్తుంది. యువతను రంగంలో భాగస్వామ్యం చేయడం ద్వారా బిజినెస్ వలసలపై ఆధారపడకుండా దేశ ఆర్థిక వ్యవస్థను సమతల్యం చేయవచ్చని పేర్కొన్నారు. భూములను వ్యవసాయేతర వినియోగానికి మార్చే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆదాయపు పన్నుల చట్టాల పునర్నిర్మాణానికి కృషి జరగవలసిన అవసరముందని చంద్రశేఖర్ రావు అన్నారు. వ్యవసాయ భూముల కొనుగోళ్లపై నిర్దిష్ట పరిమితులు విధించడం అవసరమని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ భూముల కొనుగోళ్లు, వినియోగం మరియు ప్రస్తుత పరిస్థితిపై ప్రభుత్వ పర్యవేక్షణ యంత్రాంగం దృఢంగా ఉండాలని ప్రభుత్వాలకు సూచించారు.ప్రభుత్వలు తక్షణమే వ్యవసాయ భూముల ప్రాధాన్యతను గుర్తించి, కార్పొరేట్ సంస్థల ద్వారా వాటి నిర్వ్యార్యానికి అడ్డుకట్ట వేయాలని కోరారు. వ్యవసాయ మన దేశ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ యువతతో కలిసి సేంద్రియ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా దేశ ఆహార భద్రతను పెంపొందించవచ్చు తద్వారా వ్యవసాయ రంగాన్ని పునర్జీవింప జేయ యచ్చు అని ఆయన కుండబద్దలు కొట్టారు.

## కార్తీక మాసం వేములవాడ రాజన్న దర్శనం

### రాజరాజేశ్వరి గోమాత విగ్నేశ్వర పూల దీపాలంకరణతో దార్మిక మరియు సేవా బృందము



నర్సంపేట నీలగిరి వార్త.

ఆదివారం రోజున ధార్మిక భక్తి ప్రచారకులు దాస్యం. రంగనాధ స్వామి నర్సంపేట వరంగల్ జిల్లా బాధ్యులు కుటుంబ సభ్యుల తో బాధ్యులు శ్రీ వేములవాడ రాజన్న దర్శనం చేసుకున్నారు. రోజుకు లక్షల మంది దర్శనం చేసుకుంటూ కోడె మొక్కులు కూడా చేసుకుంటున్నారని, ఈ సందర్భంగా గర్భాలయంలో భక్తుల దర్శనం వారి వారి కోరికలు నెలవై పునర్దర్శణం చేయనుకుంటున్నామని వారి వారి మాటల్లో చెప్పారు, దర్శనం మున్ముందు గా కార్తీక అమావాస్య చివరి రోజున కోనేరు లో బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపాలే దీపాలు అని హారతి తీసుకొని మొక్కులు చెల్లించుకోవడం జరిగింది, చివరగా ఆలయ దర్శనం వల్ల శుభం చేకూరుతుందని యశోద చెప్పారు. సేవకు వచ్చిన మహిళ బృందం సభ్యులు రాజన్న రాజేశ్వరి విగ్నేశ్వర వినాయక ఓమ్ నమశ్శివాయ అని దీపాలంకరణ చేశారు.

## వాసవి క్లబ్ గవర్నర్‌గా కొత్తా ప్రమాణ స్వీకారం




### క్లబ్ అభివృద్ధికి నా వంతుగా కృషి చేస్తా
### క్లబ్ నూతన గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు
### ఘనంగా సత్కరించిన విసిఐ క్లబ్




ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 1:
ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని తద్వారా సమాజ అభివృద్ధికి పాటుపడాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ మోటివేటర్, ప్రమాణ స్వీకార, సన్మాన సభ ముఖ్యఅతిథి గంపా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక వాసవి గార్డెన్ లో ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 106 ఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా నూతన గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి క్లబ్ మాజీ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు నూతన గవర్నర్ గా ప్రముఖ సీనియర్ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్తా వెంకటేశ్వరరావు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సభలో కొత్తాను వాసవి క్లబ్ నిర్వాహకులు ప్రముఖ వ్యాపారులు మిత్రులు గజమాలతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీత కొత్తా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో వాసవి క్లబ్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. సేవా కార్యక్రమాలపై దృష్టి సారించి శాశ్వత ప్రాజెక్టు లు ఎక్కువగా అమలు అయ్యేందుకు కృషి చేస్తానని అన్నారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ కొత్తా వెంకటేశ్వరరావు సారధ్యంలో వాసవి క్లబ్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు మాజీ గవర్నర్ కడవెండి శ్రీనివాసరావు, నాలా సతీష్, దోసపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు పసుమర్తి చంద్రరావు, చిన్ని కృష్ణారావు, పసుమర్తి రామ్మోహన్రావు, 36 డివిజన్ కార్పొరేటర్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, పులిపాటి ప్రసాదు, గోళ్ళ రాధాకృష్ణమూర్తి, గెల్లా కృష్ణవేణి, మా శెట్టి వరప్రసాద్, గుంటుపల్లి దివాకర్ గుప్తా, పసుమర్తి సాంబశివరావు, కోడుమూరి జగన్నాథం, న్యాయవాదులు యాచవరపు గోవర్ధన్ రెడ్డి, దిలీప్ చౌదరి. దిరిశాల కృష్ణారావు. ఆళ్ల నిరోషా. చంద్ర లీలామోహన్. శివ సుబ్రహ్మణ్యం. హెచ్చ హరిబాబు. ఆకుల సతీష్ ఆత్మకూరి వెంకట రామారావు, బచ్చు మురళీకృష్ణ, గార్లపాటి సంతోష్ కుమార్. తదితర ఆర్యవైశ్య ప్రముఖులు కార్యక్రమానికి విచ్చేసి అభినందనలు తెలియజేశారు.

## కానిస్టేబుల్ కిష్టయ్యకి నివాళులు

### నీల నాగరాజ్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా ప్రాంతంలోని కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య అని,తెలంగాణ రాష్టం కోసం ఎన్నో పోరాటాలు,ఆత్మబలిదానాలు చూసి చలించిపోయి పోలీస్ వృత్తిలో ఉండి కూడా తన కుటుంబం కంటే తెలంగాణ రాష్ట్రమే ముఖ్యం అంటూ కామారెడ్డి లో సెల్ టవర్ ఎక్కి రివాల్వర్ కాల్చుకొని అమరుడయ్యాడని అన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమ చరిత్రలో తొలి అమరుడు శ్రీకాంతాచారికి బదులుగా కానిస్టేబుల్ కిష్టయ్య పేరును చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.శ్రీకాంతాచారి డిసెంబర్ 3 న మరణిస్తే కిష్టయ్య డిసెంబర్ 1 నాడే ఆత్మబలిధానం చేసుకున్నాడని పేర్కొన్నారు.అలాగే కామారెడ్డి జిల్లాను కానిస్టేబుల్ కిష్టయ్య జిల్లాగా మార్చాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ నాయక్,శ్రీధర్ శర్మ,రమేష్, రాజేందర్,మోహణాచారి,రవితేజ,ఆంజనేయులు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న విద్యా శంకర భారతి స్వామి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
శ్రీమదభినవోద్దండ విద్యాశంకరభారతీ స్వామి, పుష్పగిరి మహాసంస్థానం బేగంపేట్ హైదరాబాద్ వారు నేడు వరంగల్ నగరంలో ప్రముఖ క్షేత్రమైన శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించి వారి దండంతో అమ్మవారి చైతన్యాన్ని విస్తృతపర్చుడానికి వారి స్వహస్తాలతో పూజ చేసి, ఆలయ కార్యనిర్వహణాధికారి కి, అర్చక స్వాములకు మరియు భక్తులకి ఆశీస్సులు అందించారు. అమ్మవారి చైతన్యం విస్తృతపర్చాలని మరియు దేశ ప్రజలు అందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని వారు అమ్మవారిని కోరినట్లుగా తెలిపినారు.

## "అవగాహనతోనే హెచ్ఐవి దూరం": అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వరల్డ్ ఎయిడ్స్ డే 2024 సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదటగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి తదుపరి కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మనము ఈ వ్యాధిని దూరం చేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఒకప్పుడు ఈ వ్యాధి అంటే చాలామంది భయపడే వారిని అలాగే ఆత్మహత్యలు కూడా చేసుకునే వారిని కానీ ప్రస్తుతం ఆధునిక చికిత్స ద్వారా హెచ్ఐవి సోకిన వారికి క్రమంగా మందులు వాడితే ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరిలాగే జీవించే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే మనము రాబోయే రోజుల్లో హెచ్ఐవి నిర్మూలించే అవకాశం ఉందని తెలియజేశారు.వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా ఎయిడ్స్ నివారణ మరి నియంత్రణ సంస్థ వివిధ కళాశాల మరియు పాఠశాలలో వ్యాసరచన పోటీలు, పోస్టర్లు తయారీ అలాగే రంగోలి పోటీల నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే హెచ్ఐవి నిర్మూలన కోసం పనిచేసే ఆరోగ్య సిబ్బందిని మరియు స్వచ్ఛంద సంస్థల సిబ్బందిని ప్రశంస పత్రాలతో తో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాధిక, ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డా. ఫరీదా,ఏ ఆర్ టి నోడలు ఆఫీసర్ డాక్టర్ శరత్ , ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్నేహ, డిపిఓ పద్మజ, డి పిఎం సుధాకర్, జిల్లా ఎయిడ్స్ నివారణ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సిబ్బంది,(సేవసంగం, వర్డ్ ,పాజిటివ్ నెట్ వర్క్, సాయి చారిటబుల్ ట్రస్ట్, హెల్పింగ్ హ్యాండ్స్ )మరియు వివిధ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపల్స్ (ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ , సౌత్ క్యాంపస్ తెలంగాణ యూనివర్సిటీ , పీజేఆర్ స్ఫూర్తి, ఇది కళాశాల, గంజి స్కూల్ , ప్రభుత్వ పాఠశాల దేవునిపల్లి )పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హైకోర్టు ద్వార సాధించుకున్న విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) హక్కులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులం బదులుగా కులవృత్తులు కమ్మరి వడ్రంగి కంచరి శిల్పి కంసాలి వృత్తులను సర్వే ఫార్మెట్ కాలాలలో చూపించడం జరిగింది. హైకోర్టు క్షుణ్ణంగా అధ్యయనం చేసి,సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)కులం బదులుగా చూపిన 5 కుల వృత్తులను, ఒకే విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)కులంగా గుర్తించాలని హైకోర్టు నిర్ణహించి ,రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తేది 29 నవంబర్ 2024 రోజున తీర్పు నివ్వడం జరిగింది. హైకోర్టు ఆదేశాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని,సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులానికి బదులుగా,పేర్కొన్న 5కుల వృత్తుల సంఖ్యా మొత్తాన్ని విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కుల సంఖ్యగా పరిగణనలోకి తీసుకొని ఇట్టి వివరాలను ఆన్ లైన్ ద్వార కంప్యూటరైజేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను.విశ్వబ్రాహ్మణ సంక్షేమం కొరకు ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ఆర్థిక కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి అట్టి కార్పొరేషన్ కు తగిన నిధులు కేటాయించి రోజు రోజుకు అంతరించి పోతున్న కుల వృతులను కాపాడాలని విశ్వబ్రాహ్మణ జనాభా ప్రాతిపదికపై అన్ని ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని రాజకీయంగా ఆర్థికంగాసామాజికంగా విద్య,ఉపాధి పరంగా తదితర అవవాకాశాలను కల్పిస్తూ విశ్వబ్రాహ్మణులను ముందుకు తీసుక వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

సమగ్ర కుటుంబ సర్వేలో డోర్ లాక్ ఉన్న కుటుంబాల వివరాలను మళ్లీ సేకరించాలి..

రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 వ తేదీ నుండి 26 వ తేది వరకు చేపట్టిన ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వేలో సర్వేకు సంబంధించిన ఎన్యూమారెటర్లు వచ్చిన సమయంలో డోర్ లాక్ ఉండడం వలన కొందమంది కుటుంబాల వివరాలను ఎన్యూమరెటర్లు సేకరించలేక పోయారు డోర్ లాక్ వలన తప్పిపోయిన వారి సమాచారాన్ని సేకరించుటకు మరొకమారు సమయం కేటాయించాలని అప్పుడే సమగ్ర కుటుంబ సర్వే పారదర్శకంగా పటిస్టవంతంగా జరిగినట్లు ఉంటుందన్న అని తెలిపారు.